# చెలిమి

శ్రీమతి మధురకవి సత్యవతి

"బచ్‌పన్‌కీ దిన్ క్యా దిన్ హై" రేడియోలో పాట మధురంగా వినవస్తూంది. నిజమే బచ్‌పన్ యెంత మధురమయినది. చీకూ, చింతా లేని బాల్యం. ఆడంబరాలూ, దుర్మార్గమూ లేని బాల్యము. సృష్టిలోని ప్రతీదీ ఆనందాన్ని కల్గించేదే కదా

"ఏమిటంత మైమరచి వింటున్నావా పాటని!" మావారు ప్రశ్నించారు. "ఏం లేదు" చెప్పేను కానీ నామనస్సుబాల్యం వేపే పరుగులుతీసింది. ఒ రోజు మావారు ఆఫీసునుంచి వచ్చి చెప్పేరు" "శ్రీధర్ పెళ్ళి నిశ్చయమైంది ఏవూరో చెప్పుకో చూద్దాం" అని అవూరు మా వూరే. అంటే నా బాల్యం ఆ వూళ్ళోనే ఎక్కువగా గడిచింది అ తరువాత మావాళ్ళకి ట్రాన్సఫరు అయిఇంకో వూరు వచ్చాము. కానీ మారు చూడాలనే నాకన్పిస్తూ వుంటుంది.

అ కొండలు, ఆ లోయలు, ఆ సీరు ఆ పూలు, ఆగాలి, అ మైదానంఅపంటే నాకెంతో యిష్టం. ఆ వూళ్ళో, లాయరు రామనాధంగారి శుభ, వాళ్ళక్కయ్యలు వాళ్ళ తోటలో సంపెంగపూలేరుకుంటూ పరిమళాలని అనుభవిస్తూ, జాజి పొద ప్రక్కన, మల్లె పందిరివెనుకగా ఆడిన ఆటలు, రకరకాల పక్షుల కూజితాలను వింటూ, పరంపర పనస. నారింజ, కమలా, బత్తాయి, జామ, నేరేడుపళ్ళను ఏరుకుంటూ, తింటూ కేరి తలతో ఎంత హాయిగా గడిపేమో కదా ఎన్ని సంవత్సరాలు ఎంత హాయిగా ఆ రోజులలో అంతడబ్బున్నా, గర్వములేనిఅమాయకురాలు శుభ. నాతో ఎంతో స్నేహంగా వుండేది రోజూ మేమిద్దరముస్కూలుకి వెళ్ళేటప్పుడు "మనిద్దరం స్నేహంగా వుండాలి పెద్దయినాసరే. నన్ను మర్చిపోవుకదూ" అనడిగే శుభ. "ఎందుకు మర్చిపోతానూ" అని నేను. అ తర్వాత

మేమీవూరినించే వెళ్ళిపోతుంటే శుభ బాధ కొన్నాళ్ళు వ్రాసుకున్న ఉత్తరాలు ఆ తర్వాత ఎవరికెవరో. ఇన్నేళ్ళ

తర్వాత మళ్ళీ ఆవూరు వెళ్తున్నామని శ్రీధర్ పెళ్ళి కారణంగా ఈయనతో చెప్పి శుభావాళ్ళింటికి వెళ్లాలి. వాళ్ళా వూరిలో వున్నారో లేదో ? వుండేవుండి వుంటారు. శుభ వుండకపోవచ్చు. కానీ వాళ్ళింట్లో అందరికీ నేను తెల్సుకదా వూహలలో తేలిన నేను శ్రీధర్ పెళ్లి పూర్తికాగానే మావారితోచెప్పి ఒప్పించి బయలుదేరాను అతను నావైపు చూసేరు "ఇలాగే వస్తావా? ఏం? అన్నాను ఒక సారి చూచుకో. అన్నారు- అవును. పెళ్ళికని తీసుకున్న రాళ్ళనగిలసెట్టూ కంచిపట్టుచీరా, ఇవన్నీ అతనికిష్టం వుండవు కానీ, శుభావాళ్ళనీ చూడాలని ఆతృత నాది. అబ్బా .. ఇప్పుడు మళ్ళీ విడిదికి వెళ్లి తయారవ్వడానికి టైం లేదు. సాయంత్రమే వెళ్లిపోతున్నాం కదా. ప్లీజ్ పదండి. అన్నాను, ఏమన లేక వూరుకున్నారు. వూరంతా మారి పోయింది. ఎన్నిరోడ్లు ఎన్నియిండ్లు, ఎంత క్రొత్తగవుంది. అయినాసరే శుభా, వాళ్లిల్లు గుర్తుపట్టాను. అదేతోట కానీ, ఇప్పుడు ఆధునికమైన మొక్కలూ, లాన్ అవీ వేసేరు. శుభావాళ్ళమ్మ నన్ను గుర్తుపట్టలేదు. నేనేచెప్పుకున్నాను వాళ్ళు కూర్చోమనకపోయినా, నేనే కుర్చున్నాను. మావారినీ కూర్చో మన్నాను.

శుభకి పెళ్ళంయిందట. నలుగురు పిల్లలట. దాని మొగుడికి పెద్దయిల్లు యిచ్చేరట. ఆఫీసువాళ్ళు. దాని పిల్లలు కాన్వెంటులో చదువుతున్నారట. అదో గొప్పలాగా చెప్పిందావిడ. చెప్పడం తప్పని అనుకానీ, నన్నేదో తక్కు-వగా అంచనావేసినట్లనిపించింది నాకు. "అన్నట్లు మా పెద్దమ్మాయిలు యిక్కడే వున్నారు, తెల్సుకదూ నీకు". అందావిడ- తెలియకేం? మేమందరం కలిసే ఆడుకునేవారంకదా ! అన్నాను- సరే లోపలికిరా- అందావిడ- ఇద్దరంకల్సి ఆల్లోకి వెళ్ళాము-

మావారు పాపం అక్కడే కూర్చున్నారు. లోపల శుభ అక్కలూ, చెల్లెళ్లూ కబుర్లు చెప్పుకుంటున్నారు. శుభ అమ్మ నాగురించి చెప్పేరు. "గుర్తుపట్టలేకపోయామే. మారిపోయేవు?. అంది ఒక అవ్వ. "ఎందుకు వచ్చేవు, ఎలా వచ్చేవు? ఎక్కడవుంటున్నావు: నీభర్త కేంపని? జీతమెంత? పిల్లలెందరు? ఏం చదువుతున్నారు? మద్రాసులో ఏ ఏ సినిమాతారల్ని చూశావు. వగైరా ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పేను.నాకు ఆసక్తిలేకపోయినా వాళ్ళకి సరదా అని తెలిసి, సినిమా షూటింగులూ వగైరా కబుర్లన్నీ చెప్పాను. వాళ్ళగురించి వివరాలూ అడిగాను, ఏవో చెప్పారు. ఇంకవాళ్లు నామీద పట్టించారు. అంటే మొదట నా నగలమీద "ఈ రాళ్ళసెట్. ఎక్కడ కొన్నావు? ఒక అక్క- ప్రశ్న మద్రాస్‌లో ఒక పేరుగాంచిన ప్రఖ్యాత నగలషాపులో కొన్నాము, చెప్పాను. "ఏదీ యిలా యియ్యి చూస్తాను."అంది ఒక అక్క. యిచ్చేను. లోపలా, బైటా త్రిప్పి చూసి, బాగుంది అని ఈర్ష్యగా

చూసి ఇచ్చేసిందామె.

ఈ చీర ఎక్కడకొన్నావు చెప్పేను జరీ చూస్తేనే తెలుస్తూందిలే అన్నారు నా హేండ్ బ్యాగ్ చూసి ఎక్కడ కొన్నావనీ ప్రశ్నించేరు? దీనిమావారు. కెనడా వెళ్ళినప్పుడు తెచ్చేరు అని చెప్పేను ఏఏదేశాలు వెళ్ళారు. ఏమేమి తెచ్చారు! అడిగేరు. చెప్పేను. మరి మీ యింట్లో ఏమేమి వున్నాయి. ఎంతఫర్నీచరు వుంది. ఏవో ప్రశ్నలు నాకుబాధని పించింది, నేను ఎన్ని వూహించేను శుభ ఒకవేళ వున్నా లేకపోయినాకనీసం వాళ్ళమ్మయినా ఆ చిన్ననాటి కబుర్లన్నీ చెప్తారనీ ఆఆనందాన్ని మళ్ళీ పొందుదామనీ ఆ పూలూ, ఆ చెట్లూఅన్నీ చూద్దామనీ వచ్చాన్నేను. వాళ్ళంతా సంకుచితంగా ఎప్పుడు మారేరు! ఏమో మరి, నాకే తెలీదు. ఇంతట్లో ఒకకారు ఆగింది

కలెక్టర్ గారావిడ, కలెక్టర్ గారావిడ అని అందరూ వాళ్ళమ్మగారితోసహా పరుగెత్తారు. అందరినవ్వులూ, మాటలూ, లోపలిదాకా విన వస్తున్నాయి "అబ్బ.... ఎన్నాళ్ళ కెన్నాళ్ళకి మామీద దయ. కూర్చోండి- కూర్చోండి, అని కూర్చోపెట్టారు. ఆవిడ నాపై పొకసారిచూసి, ఊరుకుంది- ఏవోవాళ్ళకబుర్లలోపడ్డారు- "వెళ్ళివస్తానండీ, శుభతో చెప్పండి- ఎప్పుడూ శుభనీ మీయింటినీ మర్చిపోలేనునేను- చిన్ననాటిచెలిమి అంతహాయినిస్తుంది- అనిచెప్పివచ్చేను. నాతోపాటు శుభా వాళ్ళమ్మావచ్చారు. తోటలోఒక్కసారినిలబడ్డాను-"మావారితోచెప్తున్నాను" అబ్బ.... ఎన్నిజామకాయలో ఎన్ని నేరేడుపళ్ళో- మా చిన్నప్పుడు శుభా- నేనూ ఎన్నో కోసుకుని తినేవారమో తెలుసా. ఆఆనందమే వేరు. కాయలు కూడా రుచిగానేవుండేవి- ఈ సంపెంగ చెటుకెన్నిపూవులో. మేముఎలా పెటుకునేవారమో. అందుకనే యిప్పటికీనాకు సంపెంగఅంటే అంత యిష్టం. మద్రాసులో నాకళ్ళుఇప్పటికీ అరుదయిన ఆ సంపెంగకోసమే వెతుకుతాయి-" అని చెప్పేను. వాళ్ళమ్మగారేమి మాట్లాడలేదు- వెళ్ళివస్తామని చెప్పి వస్తున్నాము.

"అయ్యో నాహేండ్ బ్యాగ్ మరిచి పోయేనండీ. మీరిక్కడేవుండండి- నేను లోపలికివెళ్ళి వెంటనే వచ్చేస్తాను- అని పరుగెట్టేను- లోపలికి వెళ్ళబోయి, అక్కడే ఆగిపోయాను- ఎందుకంటే లోపల ఎవరోమగవాళ్ళమాటలువినవస్తున్నాయి. అంటేఇంట్లో మగవాళ్ళు వుండే నన్నమాట- ఇతనిగురించి పట్టించుకోకుండా వుండిపోయారు. ఇంటికి ఎవరయినా వచ్చినప్పుడు, ఎవరయినా వచ్చి మాట్లాడవద్దా? ఇదెక్కడి మర్యాద?

"ఎవరండీ ఆవిడ? కలెక్టరు భార్య అడుగుతూంది" ఎవరేమిటిలెండి మా శుభతో ఆడుకునేది. లావుగా, పొట్టిగా వుండేది. పెద్ద జడా అదీను పోల్చలేకపోయేను" శుభా వాళ్ళమ్మ గొంతు

"ఎందుకు వచ్చిందట చిన్ననాటి చెలిమి మర్చిపోలేక, స్నేహాన్నిపురస్కరించుకునే వచ్చిందా?" ఆ ప్రశ్నించే ఆమె గొంతులో హేళన. "అం అదేం కాదులెండి దాని గొప్పంతా చూపెట్టు

కుందామనీ వచ్చుంటుంది" శుభా వాళ్ళ అక్క ఉవాచ.

"అవునే నిజంగా అ రాళ్ళ సెట్టు గోల్డే అంటావా? మద్రాసులో అలాంటివి కవరింగులో కూడా వుంటాయిటే? ఎవరో అన్నారు.

"ఛీ నిజంగా బంగారమేనే అందు కనేకదా. నేను తీసుకుని చూసేను. అది చెప్పి నగల వర్తకులు వాళ్ళ ప్రతి నగ క్రిందా, వాళ్ళ పేరు వేస్తారు. నేను చూసేను అ పేరు వుంది అంది

అదృష్టమండీ అదృష్టం, ఈ వూళ్లో వాళ్ళ వాళ్లు సామాన్యంగా వుండేవారు. అలాటిదీనాడు యిది త గొప్పదయింది. అందగాడూ, మంచివాడూ అయిన మొగుడూ. బోలెడు డబ్బూ, ఎవరి గొంతులోనో ఈర్ష్య.

"ఏమోనే అవి మాత్రం చిన్నప్పటి లాగే వుంది చిన్నపుడు చూసేవా ? మనింటిలో పూలూ, కాయలూ, అన్నీ కోసుకు వెళ్ళిపోయేది నే చూసేనుకదూ ద ని దృష్టంతా అ చెట్లమీదా పూలమీదా వుందే" శుభా వాళ్ళమ్మ అన్నారు

ఇంక నేనువినలేక లోపలికి వెళ్ళాను ఎవరి వైపూ చూడకుండా, "క్షమించండి నా బ్యాగ్‌మర్చిపోయేను. దానికోసమని రావలసి వచ్చింది" అని చెప్పి బ్యాగ్ తీసుకుని వచ్చేను.

నాలో తెలీనిబాధ దుఃఖం- ఏంమను ష్యులూ- వీళ్ళని గురించి నేనెంతగా వూహించున్నాను. ఆచిన్ననాటి తలపులు నాలో ఎంతమధురముగా వుండాలోకదా? ఆఆనందమును మళ్ళీపొందాలనే పిచ్చి తలంపుతో వచ్చేనుగదా నేనూ నాగొప్ప చూపెట్టాలనీ వాళ్ళింటికి వచ్చానా? మా కున్న దేమిటి గనుక? ఎంతో సంపన్నుల పరిసరాలలో వున్నమేము చాలాతక్కు వగా వూగురించి భావించుకుంటామే అటువంటి నాకా ఈతలంపులు.

చిన్నప్పటినుంచీ నాకు పూలూ- కాయలూ చెట్లుచూస్తే ఆనందమే- విరి సిన మందారాలూ, నవ్వే చేమంతులు పల్కరించే పారిజాతాలూ. వీటిని చెట్ల మీదచూసినా ఎంతో ఆనందం ఒకచెట్టు కాయ, ఒకచెట్టున పువ్వు ఎంతో ఆనం దాన్నిస్తుంది అంతేకానీ అది డబ్బిచ్చి కొనుక్కోలేకనా వీళ్ళు మొదట్నుంచీ యిలాటి మనుష్యులేనేమో-

నాకే చిన్నతనం వలనా, పసితనపు అమాయకత్వమువలన తెలియలేదేమో-

నగలూ- చీరలూ వస్తువులూ వీటిని దాటిపోలేమా? ఇంకానయం ఆయన కోర్కెప్రకారం నిరాడంబరముగా వచ్చి ఉంటే వీళ్ళు నన్ను వీధిలోంచిపొమ్మనే వారేమో! అయ్యో ఈర్ష్యాద్వేషాలకు అతీతమయిన చెలిమి అంతస్తులనుచూడ నీయని అమాయకత్వమును మనసు లోనే దాచుకోక ఎందుకు వచ్చాను.

శుభలేదు నిజమే కానీ ఈ వాతావర ణంలో ఇటువంటి తల్లి శిక్షణలో పెరి గిన శుభ ఇంతకంటే భిన్నంగావుంటుం దనీ ఎలా వూహించను? అనాటి చెలి మిని, స్నేహన్ని మధురంగా భావించి మరచిపోలేక ఎంతో ఉన్నతంగావూహిం

చుకొని వచ్చిన నాకు వీళ్ళు చేసినదిదా. నాలో బాధ కన్నీరు రూపములో తిరగబోయేసరికి ఆయనకు చేరువయ్యాను. ఆయన నాబాధని వూహించినట్లుగా చేయిలేసారు వూరడిస్తున్నట్లుగా-ఆయన చెయ్యిని మృధువుగా తీసుకొని కన్నీటిని చిరునవ్వుగా మార్చుకొన్నాను. "బచ్‌పన్ కీ దిన్ క్యాదిన్ హై—" నిజమే నువ్వెవరివి? నీనగల విలువెంత? ఇవన్నీ గుర్తించని బాల్యంనాటి స్నేహం-చిన్ననాటి చెలిమి ఎంత హాయైనది.

★

# రాజేశ్వరి

— శ్రీరామచంద్రమూర్తి

అతను తలుపు చేరలాగి తాళం వేస్తున్నాడు. ఆమె మేడమీద నిలబడి చూస్తూనే వుంది. అతనావిధంగా ఇంచుమించు మూడునెలలనుంచి వస్తున్నాడు రోజు అతను తలవంచుకొనే వెళ్ళిపోతున్నాడు మనిషికితగ్గలావున్నాడేమో మడమలమీదనడుస్తుంటే మదపుటేనుగు నడకలాగుంటుంది. ఆమెకు ఆ నడక టక్ చేసినప్పుడు కనుపించే చిన్నగుమ్మడికాయంత బొజ్జను, చూడు, తనలో తానే నవ్వుకొని. అదృష్టపు బొజ్జేమో అనుకొనేదామె. ఒక్కొకరోజు తనకెందుకతనిగురించి అన్న ఆలోచన కూడ ఆమెకు కలుగకపోలేదు. కాని అది గాలి వీసి రాలిపోయే పండుటాకులాంటిది, అయినా తనకి అతనికి ఏమిటి సంబంధం ప్రస్తుతం ఏంలేదు ఇకముందు-

ఆ ఆలోచనే ఆమెకు ఎదుట సహాసముద్రంలా తరించడానికి వీలు లేకుండా ఉండిపోయింది. అతనికంటేతనే పెద్దేమో కావచ్చు రాధ కృష్ణునికంటే పెద్దదికాదా।

కాని తను ఈ కృష్ణారావుకి మేనత్త కాదు, అతను గేటుదాటి వెళ్ళిపోయాడు. ఆమె వెనక్కి తిరిగింది. తిరిగిన వెంటనే అమెకుకన్పించేది గోపికావస్త్రాపహరణంచిత్రం. నగ్నశరీరులయిన గోపికలు, "తోయము వెడలిరండు తొయ్యలులారా" అనే పోతరాజుగారి కృష్ణుడు.